క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తతే ముఖ్యం

కడప కోటిరెడ్డిసర్కిల్ : అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా సహాయ అగ్నిమాపకశాఖ అధికారి బసివిరెడ్డి పిలుపునిచ్చారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం కడప సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగిరి ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న సిబ్బంది, వైద్యులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిట్ హెడ్ సూర్యప్రకాష్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యుదయ గీతాల రచనపై శిక్షణ

కడప కల్చరల్ : కడప నగరంలోని బాలలకు చిత్రలేఖనం, అభ్యుదయ గీత రచనలలో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అనూరాధ తెలిపారు. సంస్థ సభ్యులతో కలిసి గురువారం కార్యక్రమాల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ కడప బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24వ తేదీ నుంచి మే 10 వ తేదీ వరకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాలోత్సవ్ కమిటీ నాయ కులు నాగమునిరెడ్డి, రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ వేసవిలో నిర్వహించే ఈ శిక్షణ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందన్నారు. పాల్గొనేవారు తమ పేర్లను 9441035961, 9642488205, 9849496545 నెంబర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు.

వారసత్వ సంపద భద్రం

కడప కల్చరల్ : వారసత్వ సంపదను భద్రంగా కాపాడటం వెనుక చర్చి నిర్వాహకుల కృషి ఎంతైనా ఉందని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నగరంలోని కాంగ్రిగేషనల్ టౌన్ చర్చి, మజ్జిద్-యే-ఆజం, బ్రాహ్మణవీధిలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. కాంగ్రిగేషనల్ టౌన్ చర్చిఆధునికంగా కనిపించేలా తీర్చిదిద్దామని తెలిపారు. ఇంటాక్ ప్రతినిధులు కొండూరు జనార్దన్‌రాజు, గౌరీశంకర్, రాఘవేంద్రవర్మ, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి భూమిపూజ



నందిమండలంలో గుడి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఆగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ సొంత స్థలంలో సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనూరాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, రవి, గిరిధర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాజాత సభ్యులు

కమలాపురం : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మండలంలోని కోగటం గ్రామంలో పోలీస్ కళా జాగృతి బృందంతో కనువిప్పు నాటకాన్ని ప్రదర్శించారు. ప్రలోభాలకులోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పార్టీల పేరు చెప్పి పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైన సమస్య వస్తే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, కళాశాల సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని తప్పెట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తప్పెట్ల, పుల్లారెడ్డిపేట, చెరువుకిందిపల్లె గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు.

రేపు అల్లాడుపల్లెలో వేలం పాట

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో సప్లయర్స్ సామాగ్రి నిర్వహణకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆలయ చైర్మన్ జీవై వెంకటసుబ్బారెడ్డి (ఉదయ్) ఆధ్వర్యంలో వంటసామానులు, షామియానాలు, కుర్చీలు, టెబుల్స్, డెకరేషన్, డిస్కో డెకరేషన్ సామాగ్రి వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఊపందుకున్న ఇంటింటి ప్రచారం



12వ డివిజన్ చిన్నచౌక్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



5వ డివిజన్ రామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్ : నామినేషన్ల పర్వం మొదలవడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ కడప నియోజకవర్గ అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, ఆ పార్టీ అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని వారు కోరారు.

మేలు జరిగితే ఓటేయండి: డిప్యూటీ సీఎం అంజద్ బాషా

మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్ బాషా అన్నారు. గురువారం ఉదయం 11వ డివిజన్ మృత్యుంజయకుంట, సాయంత్రం 12వ డివిజన్‌లోని మానస కళ్యాణ మండపం ఎదురుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంజద్‌బాషా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 3500 వ్యాధులను చేర్చి సాయం చేసిన పెద్ద మనసు వైఎస్ జగన్‌దని తెలిపారు. మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సానపురెడ్డి శివకోటిరెడ్డి, భాస్కర్, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, పి.జయచంద్రారెడ్డి, కేసీఆర్.రామ్మోహన్‌రెడ్డి, ఆర్ఎస్.బాబు, రమేష్‌రెడ్డి, బి.క్రిష్టారెడ్డి, పేట నాగరాజు, కొండారెడ్డి, పత్తిరాజేశ్వరి, టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియలు, నారాయణమ్మ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం- మేయర్ సురేష్‌బాబు

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, కడప మేయర్ కె.సురేష్ బాబు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక 5వ డివిజన్‌లోని రామ్‌నగర్, అశోక్ నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సురేష్ బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. యానాదయ్య, హఫీజుల్లా,బండి ప్రసాద్, మదన్‌మోహన్‌రెడ్డి, బండి ఉమ, ఎ.బాలక్రిష్టారెడ్డి, రాణాప్రతాప్, కిరణ్, సుభాన్‌బాషా, రామలక్ష్మణ్‌రెడ్డి, పస్తం అంజి, శంకరాపురం సింధు, ఆర్‌వీ రమణ, షఫీవుల్లా పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఓటేయండి- ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్న



41వ డివిజన్ రవీంద్ర నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి, మాసీమబాబు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి కోరారు. గురువారం స్థానిక 41వ డివిజన్‌లో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమబాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నాయని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా వైఎస్.అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమాల్‌వలి, అల్లా బకాష్, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, సాయిబాబా విద్యా సంస్థల సీఈఓ సుధీర్‌కుమార్‌రెడ్డి



చిన్నారులకు జాగ్రత్తలను తెలియజేస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత

ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి

కడప ఎడ్యుకేషన్ : మండుతున్న ఎండల్లో వృద్ధులు, విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి సూచించారు. రాయల్ రసీద్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయల్ కరీముల్లా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఈ ఎండలలో ఎలాంటి ఆటలు ఆడవద్దని, తల నొప్పి, నీరసం లక్షణాలు కనిపించిన తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. సాయిబాబా విద్యా సంస్థల సీఈఓ సుధీర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : రోజు రోజుకూ ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో వడదెబ్బ తగలకుండా చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్.ప్రసన్నలత తెలిపారు.

నగరంలోని సీఎస్ఐ హైస్కూల్‌ను ఆమె సందర్శించి విద్యార్థులకు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ వేడిమి అధికంగాఉన్న కారణంగా రోజుకు కనీసం ఆరు లీటర్ల నీటిని తీసుకోవాలని, మజ్జిగ, పండ్ల రసాలు, గ్లూకోజ్ నీటిని తాగాలన్నారు. ప్రధానోపాధ్యాయులు దేవసహాయం, వైద్యులు నవీద్, ప్రశాంత్, సుకన్య, సౌమ్యశ్రీ, ఆశా కార్యకర్త మేరి, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

కూలర్, ఫ్యాన్లు వితరణ

కడప కల్చరల్ : కడప నగరంలోని బాసట స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న బాసట చిల్డ్రన్ హోంకు చిల్లీస్ హోటల్ అధినేత సందీప్ తన పుట్టినరోజు సందర్భంగా రూ.20 వేల రూపాయల విలువచేసే కూలర్, రెండు ఫ్యాన్లను తన మిత్రుడి ద్వారా అందించారు. మరో చిన్నారి నాగ శ్రియాంష్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో చంద్రమౌళి రెడ్డి, ఈశ్వర్, సుధన్వ పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు పి.జయచంద్రారెడ్డి, కోలా కొండయ్య, రమేష్ రెడ్డి కోరారు. గురువారం నామినేషన్ వేస్తున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. ఆకేపాటి గెలుపు తథ్యమని వారు తెలిపారు.

వైభవం.. జగదభిరాముడి పట్టాభిషేకం



పట్టాభిషేక క్రతువు నిర్వహిస్తున్న వేద పండితుడు

కడప కల్చరల్ : వసంత నవరాత్రులలో భాగంగా కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలోనికోదండ రామస్వామి ఆలయంలో గురువారం రాత్రి జగదభిరాముడి పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీ లక్ష్మణ ఆంజనేయ సమేత సీతారాముల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య పట్టాభిషేక క్రతువు వైభవంగా నిర్వహించారు. బంధుమిత్రులు, ఆత్మీయులు ఈ అపురూపమైన ఘట్టాన్ని తిలకించేందుకు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త డి.వెంకటరెడ్డి కార్యక్రమ ప్రాధాన్యతను, శ్రీరామ నవమి తర్వాత పట్టాభిషేకం ఆవశ్యకతన వివరించారు.

వరదనీటి కాలువల నిర్మాణం పూర్తిచేయాలి



పాత బస్టాండులో అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : కడప నగరంలో వరదనీటి కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. గురుకుల్ విద్యాపీఠల్, జిల్లా కోర్టు, ఎర్రముక్కపల్లె, పాత బస్టాండు, ఎస్‌బీఐ కాలనీల్లో జరిగే వరదనీటి కాలువలను గురువారం ఆయన పరిశీలించారు. రోడ్డుకు, కాలువకు మధ్య ఉన్న గ్యాప్‌ను మట్టితో పూడ్చి వేయాలన్నారు. ఆర్టీసీ గ్యారేజ్ వద్ద సరైన ఎర్త్ వర్క్ చేయాలన్నారు. మురళీ థియేటర్ జంక్షన్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ జంక్షన్ వరకూ డ్రైన్ ఏర్పాటు చేయుటకు మార్కింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం రిమ్స్‌లో క్రిటికల్ కేర్ హాస్పిటల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌డీ, నగరపాలక ఇంజినీరింగ్ అధికారులు, రిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

దళితులపై కపట ప్రేమ

ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పులి సునీల్ కుమార్

కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో దళితులు జగనన్న వెంట ఉన్నారనే అక్కసుతోనే పచ్చ పత్రికలు రోత రాతలు రాస్తూ కపట ప్రేమ చూపుతున్నాయని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్ ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్‌తో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ఎల్లో మీడియా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చెబుతూ కథలు అల్లుతోందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడుదళితుల సంక్షేమం, అభివృద్ధి వారికి గుర్తుకు రాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కీలక మంత్రిత్వ శాఖలైన హోం, విద్యాశాఖలను దళితులకు ఇచ్చారని గుర్తు చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అవమానించారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు కుప్పలు తెప్పలుగా నమోదయ్యాయని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దళితులకు భద్రత, రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు, చిట్టి బాబు, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. వివిధ సచివాలయాలలో పనిచేస్తున్న 124 మంది వలంటీర్లు రాజీనామా లేఖను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఇప్పటివరకు మొత్తం 245 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపుకోసం తమ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం వద్దిరాల గ్రామ పంచాయతీకి చెందిన 11 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం మండల పరిషత్ అధికారిణి షంషాద్ భానుకు ఈ మేరకు రాజీనామా పత్రం అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ఖలీల్‌బాషా, శివయ్య, నవీన్ కుమార్, సతీష్‌కుమార్, దస్తగిరమ్మ, రామేశ్వరి, శివజ్యోతి, గురు నవీన్‌రెడ్డి, శివాని, చిన్నప్ప, కమ్మయ్య ఉన్నారు.

జగనన్న సీఎం అయితే మళ్లీ సంక్షేమ పథకాల అమలు



వల్లూరు : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి



పెండ్లిమర్రి : మాచునూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి



చెన్నూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి



కమలాపురం 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌లాజం

వల్లూరు : జగనన్న మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని కొప్పోలు, పుత్త చిన్నాయపల్లె, గొల్లఓబాయపల్లె, కుమారునిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త కొట్టాలు గ్రామాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బీజేపీ, జనసేనతో కలిసి మళ్లీ అనేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించడానికి వస్తోందని వారి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు వేణు గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట్రామిరెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కుళాయిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, బోరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, దేవేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మునిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, వాసుదేవరెడ్డి, వంశీధర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, విజయ బాస్కర్‌రెడ్డిలు కోరారు. గురవారం మాచునూరు గ్రామ పంచాయతీలోని బుద్దాయపల్లె, చావలి, అరవేటిపల్లె, చౌటపల్లె, చౌటపల్లె దళితవాడ, మాచునూరు, మాచునూరు దళితవాడ, కొత్తపేట, ఏరాసుపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య పాల్గొన్నారు.

చెన్నూరు : స్థానిక ఒకటవ సచివాలయం పరిధిలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ పోచంరెడ్డి నరేన్ రామాంజనేయులురెడ్డి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించిన రవీంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జి .ఎస్.భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎం.రవిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, మెడికల్ రవి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, నాయకులు అన్వర్‌బాషా, మునీర్‌అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, ఫషీర్, అబ్దుల్‌రబ్, వారిష్, హస్రత్, సత్యరాజు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నిత్య పూజయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని 12, 13 వార్డుల్లో హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌస్‌లాజం షాషావలి, గౌస్ మున్నా, జిలానీబాషాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వం మైనార్టీలకు అందించిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ముస్లింలకు నవతర్నాలతో కూడిన సంక్షేమ పథకాలు అందించిన ముస్లిం పక్షపాతి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, హిదాయతుల్లా, నిఖిల్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, ఖాజా హుసేన్, ఖాజాపీర్, సుధాకర్, కొండారెడ్డి, సురేష్, రాజారెడ్డి, ఇర్ఫాన్, మస్తాన్, దేవదానం, మోనార్క్, జాఫర్, ఇర్షాద్, మస్తాన్, జిలాన్, జెట్టి నగేష్, నూర్ తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల పట్టాభిషేకం



రాజుపాళెంలో గరుత్మంతుడి వాహనంపై ఊరేగుతున్న సీతారామలక్ష్మణులు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకల ముగింపు సందర్భంగా సీతారాముల పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాతసేవ, విశేష అభిషేకాలు, అర్చనలు, తిరుమంజనం, సామ్రాజ్యపట్టాభిషేక మహోత్సవాలను వేదపండితులు నిర్వహించారు. గణపతి, నవగ్రహ, శాంతి హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

రాజుపాళెం: శ్రీరామనవమిని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజుపాళెంలోని కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారామలక్ష్మణులను ప్రత్యేకంగా అలంకరించి గరుత్మంతుడి వాహనంపై ఊరేగించారు. స్వాములను రాత్రి 10 గంటల నుంచి శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల వరకు గ్రామంలో ఊరేగించారు. స్వాములు తమ ఇంటి వద్దకు రాగానే ప్రజలు కాయాకర్పూరం సమర్పించి పూజలు చేశారు. ఆలయ ఆవరణలో బొమ్మలు, ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది.

కమలాపురంలో తొలిరోజు నిల్

కమలాపురం : సాధారణ ఎన్నికల్లో తొలిఘట్టం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాటు సిద్ధం చేశారు. మెయిన్ గేటు నుంచి రెండు వైపుల100 మీటర్ల దూరంలో స్టాప్ బోర్డులు ఏర్పాటు చేసి అక్కడ ప్రజలు గుంపులుగా లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే ఆర్‌ఓ కార్యాలయంలో ఆర్‌ఓ గణేష్‌కుమార్‌తో పాటు ఏఆర్ఓ సుబ్రహ్మణ్యం, ఇతర సిబ్బంది నామినేషన్లు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే మొదటి రోజు ఏ ఒక్క పార్టీ వారూ నామినేషన్లు దాఖలు చేయలేదు.